అంకిత భావంతో విధులు నిర్వహించాలి

-జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహీద్

వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

పాపన్నపేట, జనవరి 6, ప్రభాతవార్త: అంకిత భావంతో అత్యవసర వాహనాల సిబ్బంది విధులు నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్ పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేటలో టేక్మాల్, పాపన్నపేటలకు సంబంధించిన వాహనాలను, అత్యవసరంగా వినియోగించే సమాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్ జాన్ షీహీద్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిల్లోనే బాధితులు 108కు కాల్ చేస్తారని, ఫోన్ వచ్చిన వెంటనే అలక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. మెదక్ జిల్లా ఈఎం మహేష్‌కుమార్, పైలట్లు చాంద్ పాషా, చంద్రమోహన్, ఈఎంటీలు ఆశయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 5 వరకు టీజీయూజీసెట్‌కు దరఖాస్తులు

కొల్చారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శిరీష

కొల్చారం, జనవరి6 ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో చేరేందుకు టీజీయూజీసెట్ నిర్వహిస్తున్నట్లు కొల్చారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శిరీష తెలిపారు. ఈ పరీక్షకు ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే మార్చిలో ఇంటర్ పూర్తి చేసే విద్యార్థులు అర్హులని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు ఉండాలని పేర్కొన్నారు. వివవరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీజీటీడబ్ల్యూ గురుకులం. తెలంగాణ. జీవోవీ.ఇన్ లేదా, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్.ఏసీ,ఇన్‌ని సంప్రదించాలని సూచించారు.

తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

స్కీం వర్కర్ల స్కీములను ప్రైవేటీకరణ ఆపాలి

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

స్కీం వర్కర్ల స్కీములను ప్రైవేటీకరణ అపాలని కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.పద్మ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్‌లు డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని దేశ వ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం సిద్దిపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్లకు రూ.10 వేల పెన్షన్ ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్రలు ప్రవేశపెట్టిన స్కీములలో పన ఇచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్కీములను నిర్వీర్యం చేసే అనేక నిర్ణయాలను తీసుకవస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా 72 స్కీములలో ఒక కోటి మంది పని చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 3న్నర లక్షల మంది పని చేస్తున్నారని తెలిపారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. స్కీంల ప్రైవేటీకరణ అపాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మామిడాల కనకయ్య, కార్మికులు శశిరేఖ.రమణి, కనకవ్వ, పోశవ్వ, రజిత తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువ శిబిరానికి తారా కళాశాల విద్యార్థులు

సంగారెడ్డి టౌన్, జనవరి 6, ప్రభాతవార్త: జనవరి 12వ తారీఖు నుంచి 16వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహరాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహించే జాతీయ యువ శిబిరానికి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారీ ప్రభుత్వ కళాశాల (ఎ) విద్యార్థులు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యం ప్రవీణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు బిఎస్‌పి సంవత్సర విద్యార్థి బైండ్ల దత్తు, బిబిఎ తృతీయ సంవత్సరం విద్యార్థి నరేష్‌లు ఎంపకియ్యారన్నారు. కర్ణాటకలోని హుబ్లిలో ఈ నెల 12 నుంచి 16వరకు జరిగే జాతీయ యువ ఉత్సవాల్లో కళాశాల విద్యార్థులు పాల్గొంటారన్నారు. కళాశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఉత్సవాలకు ఎంపికవడం పట్ల ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్, డాక్టర్ ఉపేందర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్దులు, డాక్టర్ పద్మజ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాకృష్ణశర్మ

వసతి గృహాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, జనవరి 6, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం మోడల్ స్కూల్‌లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటీ రాధాకృష్ణశర్మ అన్నారు. మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ అదర్శ పాఠశాల అవరణలో బాలికల వసతి గృహంను అయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహంలో పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీస్ మీడియం ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వసతి గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. అయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కనకరాజు,సదానందంగౌడ్, వైకుంఠం, వనితరవీందర్‌రెడ్డి, కాముని శ్రీనివాస్, కుంటయ్య, సుభాష్, ఎల్లయ్య, ప్రిన్సిపల్ పద్మలత తదితరులు పాల్గొన్నారు.

గోవింద్‌రాజ్‌పల్లిలో రెవెన్యూ అధికారి విచారణ

హత్నూర జనవరి 6,ప్రభాతవార్త: హత్నూర మండలం గోవింద్‌రాజ్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వభూమికి సంబందించిన పిర్యాదుపై హత్నూర ఆర్ఐ శ్రీనివాస్ శుక్రవారంలో విచారణ జరిపారు. గ్రామంలోని తెలంగాణక్రీడా ప్రాంగాణానికి సంబంధించిన విషయంపై స్థానికంగా వివాదం నెలకొంది.గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 5లో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయాలంటూ గ్రామసర్పంచ్ మరి కొందరు గ్రామస్థులు అక్కడికి మార్చారు. ఇదే స్థలం తమదంటూ గ్రామానికి చెందిన మహిళా పట్టుపడుతోంది. ఇదే విషయంలో గ్రామంలో అబివృద్ధిపనుల ప్రారంభం నిమిత్తం ఇటీవల గ్రామానికి వచ్చిన స్థానిక శాసనసభ్యులు మదన్‌రెడ్డి దృష్టికి తీసుకోచ్చారు. ప్రస్తుతం తెలంగాణక్రీడా ప్రాంగణంను కొనసాగిస్తున్నారు. నెలక్రీతం వివదాస్పద స్థలంను ఆర్ఐ పరిశీలించారు. మరోవిదతగా శుక్రవారం గ్రామంలో స్థానికుల సమక్షంలో పంచనామ నిర్వహించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

పటాన్‌చెరు, జనవరి 6. ప్రభాతవార్త: పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామ పరిధిలోని పద్మారావునగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిపై నుండి ఈ నెల 5 గురువారం రోజున 30 సంవత్సరాల గల గుర్తు తెలియని వ్యక్తి కిందపడి తల వెనుక భాగంలో తీవ్ర రక్తస్రావం అవడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికలు సమాచరాం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పటాన్‌చెరు పోలీసులు మృతుడి ఆచూకీ తెలిసినవాళ్లు తమని సప్రందించాలని కోరారు. ఈ మేరకు విచారణ చేపట్టినట్లు ఎస్ఐ సురేందర్ రెడ్డి తెలిపారు.

టీచర్ల కోసమా..విద్యార్థుల కోసమా?

డిఈఓ తీరుపై జడ్పీ సమావేశంలో నిరసన

సంగారెడ్డిబ్యూరో, జనవరి 6,ప్రభాతవార్త: సంగారెడ్డిజిల్లా పరిషత్ సర్వసభ్యసమావేశంలో సభ్యులు జిల్లా విద్యాధికారితీరుపై ధ్వజమెత్తారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజయ్‌పాల్ రెడ్డి ఆధ్యక్షతన శుక్రవారం సంగారెడ్డి జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅథితిగా మంత్రి హరీష్ రావు,ఎంపిలు కొత్తప్రభాకర్‌రెడ్డి, బిబిపాటిల్ ఎమ్మెల్యేలు మానిక్‌రావు, భూపాల్‌రెడ్డి, క్రాంతికిరణ్, జగ్గారెడ్డి. శాసనమండలి సభ్యులు యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎ. శరత్, అడిషనల్ కలెక్టర్, జడ్పీటిసిలు,ఎంపిపిలు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా విద్యాధికారి రాజేష్ తీరుపై హత్నూర, నాగల్‌గిద్ద,వట్‌పల్లి, జిన్నారం జడ్పీటిసి సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్‌గురించి ఆలోచించకుండా ఉపాధ్యాయుల ప్రయోజనాలకు ప్రాధ్యానతనిస్తూ డిఇఓ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నాడని నాగల్‌గిద్ద జడ్పీటిసి ఆరోపించారు. కొందరు ఉపాధ్యాయులు విధులకు రాకుండా, రియల్ ఎస్టేట్ ఇతర వ్యాపారాలు చేస్తున్నారని, ఇక్కడ ఉపాధ్యాయుల,ఎంఇఓ తీరుపై ఆధారలతో సహపోటోలు, వీడియోలోతో కలిపి వందపేజీల లేఖను అందించి ఆరునెలలు అవుతుందని, గతజడ్పీ సమావేశంలో కూడ ఇదే విషయంపై పిర్యాదుచేసి ప్రశ్నించినా, ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని డిఇఓ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఇస్తున్న మాముళ్ళు తీసుకుని జేబులు నింపుకుంటున్నారని, ఒక ఉపాధ్యాయునికి, డిఇఓ బయపడటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉపాధ్యాయులతో డిఇఓ ఒప్పందాలు చేసుకుని జేబులు నింపుకుంటున్నారని రాజురాథోడ్ ఆరోపించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మెన్ మంజుశ్రీజయపాల్‌రెడ్డి డిఇఓని సూచించారు. రేపు సాయంత్రానికల్లా నివేదిక ఇవ్వాలని సమావేశంలో పాల్గొన్న ఆదనపు కలెక్టర్ డిఇఓను ఆదేశించారు. ఇంచార్చి ఉపాధ్యాయురాలిని మార్చాలని వినతిచేసి నెలల గడుస్తున్నా, డిఇఓ పట్టించుకోవడంలేదని అన్నారు. విధులపట్ల నిర్లక్ష్యవహిస్తున్న ఇంచార్చి ఉపాధ్యాయురాలిని మార్చడంలో మీకున్న ఇబ్బందులు ఎమిటిని ప్రశ్నించారు హత్నూర జడ్పీటిసి సభ్యులు పి.అంజేయులు, మీకు చేతకాదంటే మేము ప్రశ్నించడం మానుకుంటామని అన్నారు. తమ మాటలకు ప్రాధ్యానం లేనప్పుడు మాకు పదవులేందుకని జడ్పీటిసి అంజనేయులు ప్రశ్నించారు. ఇతర మండలాలకు ఉన్న ఎంఇఓను, జిన్నారం మండలానికి ఇంచార్చి ఎంఇఓగా బాధ్యతలు ఇవ్వడంలో అంతర్యం ఏమిటని జిన్నారం జడ్పీటిసి సభ్యులు ప్రభాకర్ డిఇఓను ప్రశ్నించారు. ఫోన్‌చేసిన స్పందంచడం లేదని అన్నారు. మాఫోన్లు ఎత్తేస్థాయికి మించి, మీ స్థాయి ఉందా అని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల ఫోన్లు ఎత్తి వారికి జవాబు ఇవ్వాలని జడ్పీ చైర్మెన్ డిఇఓకు సూచించారు. వట్‌పల్లిలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా, అందరికిని డిప్యూటేషన్లపై పంపించడంలో అంతర్యం ఏమిటని వట్‌పల్లి ఎంపిపి ప్రశ్నించారు. ఉపాధ్యాయుల కోసం కాదు, విద్యార్థుల కోరకు పనిచే యండని ఆమె కోరారు. కోహిర్ మండలంలోని దిగ్వాల్‌లోని పదవ తరగతి పరీక్షాకేంద్రాన్ని మార్చడంలో అంతర్య ఏమిటిని సభ్యులు ప్రశ్నించారు. దశాబ్దాలపాటు అక్కడ ఎస్ఎస్‌సి పరీక్షకేంద్రం ఉందని, అక్కడ అన్ని సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నప్పటికి, ప్రైవేటు పాఠశాలలోకి పరీక్షాకంద్రం మార్చటంఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వపాఠశాలలో నుండి పరీక్షా కేంద్రం ప్రైవేట్ పాఠశాలకు మారిస్తే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. దిగ్వాల్ పరీక్షా కేంద్రంను మార్చవద్దని, అక్కడ సంవత్సరాల తరబడి కేంద్రం కొనసాగుతుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు సూచించారు. ఆర్‌అండ్‌బి ఎస్ఈ సమావేశానికి హాజరుకాకపోవడంపట్ల మంత్రి హరీష్‌రావు అసహనం వ్యక్తం చేశారు. కార్యాలయంలోనే ఉండి, సమావేశానికి రావడానికి ఇబ్బంది ఏముందని ప్రశ్నించారు. ఇది ఆయన స్థాయికి తగిన సమావేశం కాదా అని ప్రశ్నించారు. జిల్లాలో 134 నూ తన గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరైనప్పటికి ఇప్పటి వరకు పనులు ఎందుకు ప్రారంభించలేదని పిఆర్ ఇఇని ప్రశ్నించారు. కారణాలు కాదు, మంజూరై నెల రోజులవుతున్న ఇప్పటి వరకు పనులు ఎందుకు ప్రారం భించలేదని ప్రశ్నించారు. కొందరు ప్రజాప్రతినిధులు సవరణలు కోరడంతో ఆగిందని కలెక్టర్ బదులివ్వగా, వచ్చిన వాటిని ప్రారంభించండి, మరికొన్ని కావలంటే మంజూరు ఇస్తామం, కాని వచ్చిన వాటిని ఆపడం సరైం ది కాదని మంత్రిఅన్నారు. పిఆర్,ఆర్‌అండ్‌బి పనుల గురించి వారం వారం సమీక్షసమావేశాలు నిర్వహించి, పనులు సత్వరం పూర్తిఅయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, మంత్రి సూచించారు. నిబంధనల పేరుతో కేం ద్రం వివిధ పద్దులకింద రాష్రానికి రావలసిన మొత్తం 40వేల కోట్లు నిలిపివేసిందని మంత్రి వివరించారు. కొం దరు సభ్యులు అడిగిన ఒక సమస్యపై మంత్రిమాట్లా డుతూ పైవ్యాఖ్యలు చేశారు. కేంద్రం నిబంధనల పేరుతో ఆంక్షలు పెట్టినిధులను అడ్డగించుకున్న,ముఖ్యమంత్రి రైతు బంధు నిధులు రైతులకు సకాలంలో అందించారని అన్నారు. జిల్లాలోని రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు 93 కోట్టు, పంచాయతీరాజ్‌శాఖలో పనులకు 26కోట్లు ప్రభు త్వం మంజూరు చేసిందని అన్నారు. సంగారెడ్డి ఎమ్మె ల్యే జగ్గారెడ్డి నియోజకవర్గంలో 5వేల కోట్ల పనులకు నిధులు మంజూరుచేయాలని మంత్రి హరీష్‌రావును కోరారు. దలితబంధు పథకంలో నాకు కొంత కోటా కేటాయించాలని మంత్రిని జగ్గారెడ్డి కోరారు. ఎసిడిపి, రోడ్లు పనుల గురించి నిధుల కేటాయింపుల కొరకు పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు, పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు

ఇష్టంతో చదివితే కష్టం మీ దరికి చేరదు

సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి

ములుగు, జనవరి 6 (ప్రభాతవార్త):

ఇష్టంతో చదివితే ఎంతటి కష్టమైనా మీ దరికి చేరదని, ప్రతి ఒక్క రంగాలలో విజయాలు మీవెంట నడుచుకుంటూ వస్తాయని, జీవితంలో అత్యున్నత లక్ష్యాలను సాధించడంలో ఆత్మవిశ్వాసాన్ని చదువు యొక్క విలువలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ములుగు మండలకేంద్రంలో గల అటవీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఆమె నేరుగా మాట్లాడుతూ విద్యార్థి దశలో కొన్ని సవాళ్ళను ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ప్రతి ఒక్కరూ తమ తమ లక్ష్యాలను విజయవంతంగా చేదించగల సత్తా, సామర్థ్యం మీలో ఉండాలన్నారు. విజయం మన వెంట నిలవాలంటే ఎన్నో ఒడిదుడుకులతో పాటు ఎదురుదెబ్బలను కూడా లెక్కచేయకుండా వచ్చిన అడ్డంకులను తొలగించుకుంటూ నిరుత్సాహపడకుండా ఎదగాలని ఆమె సూచించారు. ఏకాగ్రత, దృఢసంకల్పంతో ముందుకు సాగాలన్నారు. కృషి, పట్టుదల, అంకితభావం విజయానికి మూలాలు అని, మీరు కన్న కలలను సాధించడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పడిన కష్టాలను సాధించిన విజయాలను విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ అన్ని రంగాలలో విజయం సాధించాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్, సిఎం ఓఎస్‌డి ప్రియాంకవర్గీస్, కళాశాల జాయింట్ డైరెక్టర్, ఐఎఫ్ఎస్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ములుగు అటవీ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న సిపి శ్వేతారెడ్డి

అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లపట్టాలను అందజేస్తున్న మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులు

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి హరీష్‌రావు

పటాన్‌చెరు, జనవరి 6. ప్రభాతవార్త: నిరుపేదల సొంత ఇల్లు అందిచాలన్న సమన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో జీవో నెంబర్ 58 ద్వారా ర్రాష్టంలోనే అత్యధికంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని నిరుపేదలకు ఇళ్ల పట్టాలను అందజేయడం జరిగిందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 738 లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మినీ ఇండియాగా పేరుందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో కార్మికులు, కర్షకులు, నిరుపేదలు అత్యధికంగా నివసిస్తున్నారని తెలిపారు. వారందరికీ మేలు చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ జీవో నెంబర్ 58, 59 అమల్లోకి తెచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా జీవో నెంబర్ 58 ద్వారా గతంలో ఒకేసారి 5 వేల పైచీలుకు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశామని గర్తు చేశారు. అతి త్వరలో నియోజకవర్గంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేయడంతో పాటు జీవో నెంబర్ 59 ద్వారా అర్హులైన వారికి ఇళ్ల పట్టాలను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు.

బిఆర్ఎస్ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి

ఆలయానికి డబల్‌రోడ్డు, నిధుల మంజూరు మోతిమాతకు మంత్రి హరీష్‌రావు పూజలు

జహీరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త: గత పాలకుల పాలనలో గిరిజనులు గిరులకు పరిమతమయ్యారని, ప్రత్యేక తెలంగాణలో బిఆర్ఎస్ పాలనలో గిరిజనలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా పాలన సాగిస్తున్నామని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పరపల్లి తండాలో కొలువున్న గిరిజనుల ఆర్ధాద్య దైవం మోతి మాత జాతర ఉత్సవాలు కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. శుక్రవారం మంత్రి హరీష్‌రావు జహీరాబాద్ ఎంపి, ఎమ్మెల్యే బిబి పాటిల్, కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆయా శాఖల అధికారులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి తండాల అభివృద్ధికి, గిరిజనుల అభ్యున్నతికి కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. గిరిజనులకు 6 శాతం రిజర్వేషన్లను 10 శాతానికి పెంచినట్లు గుర్తు చేశారు. గిరిజనులు విద్యారంగంలో (డాక్టర్లుగా, ఇంజనీర్లుగా) దూసుకుపోతున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ హయాంలోనే మోతిమాత ఆలయం అభి వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎంపి, గిఇజనుల కోరిక మేరకు ఆలయాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామని, ఆలయం వరకు డబుల్ లైన్ రోడ్డు, పల్లె దవాఖానాలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి సభికుల హర్ష ద్వానాల మధ్య ప్రకటించారు. ఆలయానికి ఎంపి నిధుల నుంచి 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఎంపి బిబి పాటిల్ ప్రకటించారు. కార్యక్రమంలో జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ శాసన సభ్యులు కొనింటి మాణక్‌రావు, చంటి క్రాంతి కిరణ్, మహారెడ్డి భూపాల్‌రెడ్డి, కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, అదనపు కలెక్టర్లు రాజార్షిషా, వీరారెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆర్‌డిఓ రమేశ్‌బాబు, జడ్పీటిసి సభ్యులు అరుణ విజయమోహన్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్‌పవర్, ఆలయ కమిటి చైర్మన్ రామ్‌శెట్టి, నాయకులు జైపాల్‌రెడ్డి, ఎండి తన్వీర్, ఎంజి రాములు యాదవ్, మంకాల్ సుభాష్, శ్రీనివాస్‌రెడ్డి, ఉమాకాంత్ పాటిల్, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో మోతిమాతను దర్శించుకుంటున్న తన్నీరు హరీష్‌రావు

ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

సిద్దిపేట రూరల్, జనవరి 6, ప్రభాతవార్త : నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై కొందరూ వ్యక్తులు చేసిన దౌర్జన్యాన్ని ఉపాధ్యాయ సంఘాట పోరాట కమిటీ(యుఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ సిద్దిపేట సభ్యులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ ఎదుట యుఎస్‌పిసి అధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు జి.తిరుపతిరెడ్డి, యాదగిరి, విజేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ కోటగిరిలో ఉపాధ్యాయునిపై దాడి చేసి అవమానించిన అరాచక శక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులను అణచివేయాలన్నారు. ఉపాధ్యాయునికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.అనాగరిక చర్యను పోలీసులు అడ్డుకోకపోగా అరాచక శక్తులకు వత్తాసు పలకడం సరికాదన్నారు. ప్రజాస్వామ్య వాదులు, సామాజిక వాదులు ఇలాంటి సంఘటనలు అడ్డుకొకపోతే రాబోయే కాలంలో ఉపాధ్యాయులను పాఠాలు చెప్పనివ్వరన్నారు. విద్యా సంస్థల్లో ప్రశాంత వాతావరణం నెలకొల ్పలన్నారు. యుఎస్‌పీసీ కమిటీ సభ్యులు సమ్మయ్య, రాములు, కృష్ణ, చంద్రభాను, శివలింగం, శివాజీ, మల్లయ్య, గిరిబాబుచ కిష్టయ్య, రాములు, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, సత్తయ్య, సాగర్, విజయ్, చంద్రశేఖర్, సాదత్ అలీ, రాజనర్సు, మనీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న దృశ్యం

ఖజానాశాఖ ఉద్యోగులు పనితీసు భేష్

సిద్దిపేట రూరల్, జనవరి 6, ప్రభాతవార్త :

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఖజానాశాఖ ఉద్యోగులు ఎంత అద్భుతంగా పని చేస్తున్నారని టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి, జిల్లా ఖజానాశాఖ అధికారి బాలరాజులు అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని ఖజానాశాఖ కార్యాలయం అవరణలో శుక్రవారం నిర్వహించిన టి.ఖజానా శాఖ కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లాశా

రుద్రయాగంలో పాల్గొన్న వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతులు

గొల్లపల్లిలో ఘనంగా రుద్రయాగం

నర్సాపూర్, జనవరి 6, ప్రభాతవార్త: మండల పరిధిలోని గొల్లపల్లిలో గల శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మల్లిఖార్జునస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఆలయ నిర్మాణ దాత, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో రాధామల్లేష్‌గౌడ్ దంపతులతో రుద్రయాగం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా జరిగాయి. వేద పండితులు హరిప్రసాద్‌శర్మ మంత్రోచ్చరణ మధ్య ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నాయకులు గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ తదితరులు శ్రీమల్లిఖార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాధామల్లేష్‌గౌడ్ శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈ జాతర ఉత్సవాల్లో సర్పంచ్ బోయిని కృష్ణ, ఉప సర్పంచ్ గణేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ కొత్త రవీందర్‌గుప్త, విజయకుమార్ గుప్త నవీన్‌గుప్త, రామాగౌడ్, కోళ్ళ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

కౌడిపల్లి, జనవరి 6, ప్రభాతవార్త: నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి సొంత గ్రామమైన కౌడిపల్లి గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. శుక్రవారం ఆయన కౌడిపల్లిలో నూతనంగా మంజూరైన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించడానికి వచ్చారు. భవన నిర్మాణం పనులు నాసిరకంగా కాకుండా నాణ్యతతో నిర్మించి ఇవ్వాలని కాంట్రాక్టర్‌కు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వా కార్యాలయాలకు పక్క భవనాలు, పురాతన ఆలయాలను పునఃనిర్మాణం చేయడం, మినీ ట్యాంక్ బండ్‌పై కట్టమైసమ్మ ఆలయం నిర్మించి మత్స్యకారులకు బహుమతిగా ఇవ్వడమే ధ్యేయం అన్నారు. ముదిరాజ్ సంఘం అభ్యున్నతికి సహాయం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరగా 50 పడకల నిర్మాణం పూర్తై గ్రామీణ ప్రాంత పేద రోగులకు వైద్య సేవలు అందించేలా చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాజు నాయక్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి, మహమ్మద్ నగర్ సొసైటీ వైస్ చైర్మెన్ చిలుముల చిన్న చిన్నంరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు పైడి శ్రీధర్ గుప్త, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సాన రామాగౌడు, సర్పంచులు యేల్లం, నాయకులు పాండ్ర నర్సింగ్‌రావు, అమర్‌సింగ్, మోతీలాల్ గౌడు తదితరలు పాల్గొన్నారు.

బాలికలు అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంతోష

శివ్వంపేట, జనవరి 6 ప్రభాతవార్త: సమాజంలో బాలికలు అప్రమత్తంగా ఉండాలని ఐసీడీఎస్ శివ్వంపేట సెక్టార్ సూపర్‌వైజర్ సంతోష అన్నారు. శుక్రవారం కస్తూరిబా బాలికల పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికలకు లింగ వివక్షపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి నుండి మొదలు సమాజంలో ఎక్కడైనా బాలికల పట్ల అసభ్యంగా ఎవరైనా ప్రవర్తించినట్లయితే 100 లేదా చైల్ హెల్ప్‌లైన్ 1098కు ఫోన్ చేయాలని ఆమె తెలిపారు. పోలీసులు బాలికల పేరును గోప్యంగా ఉంచి రక్షణ కల్పిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ ముద్దగుళ్ల నవీన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దశంకరంపేట, జనవరి 6 ప్రభాతవార్త: ఎస్టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నోడల్ అధికారి రాజేశ్వర్‌రావు చేతుల మీదుగా ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుజాత, విజయ్‌కుమార్, విఠల్, ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్టీయూ బాధ్యులు పాల్గొన్నారు.

బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశం

కొల్చారం, జనవరి 6 ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలో కొల్చారం మండల బీజేపీ బూత్ అధ్యక్షులు సమావేశం మండల అధ్యక్షులు పాతూరి దయాకర్ ఆధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ పాలక్‌గా వ్యవహరిస్తున్న కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం విచ్చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గం ప్రభారీగా వ్యవహరిస్తున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు సంగసాని సురేష్, బీజేపీ జిల్లా ఐటీ కన్వీనర్ సందీప్, మండల ఇంచార్జి రమేష్‌గౌడ్, కౌన్సిలర్ గోడ రాజేందర్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశం దృశ్యం

స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

శివ్వంపేట, జనవరి 6 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలైన స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.మహేందర్‌రెడ్డి అన్నారు. స్కీం వర్కర్ల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని శుక్రవారం స్థానిక తహశీల్దార్ శ్రీనివాసచారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీంలలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజనం, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎన్‌హెచ్ఎం, ఐకేపీ, వీవోఏలు, సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీంలు దేశ వ్యాప్తంగా పని చేస్తున్నాయని, ఇందులో దేశంలో కోటి మంది, రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లుగా గత 40 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నారని అన్నారు. వీరిలో అత్యధికులు మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్కీం వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని జీవో జారీ చేసిన విషయం తెలిసిందేనన్నారు. రాబోయే కాలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులందరూ ఐక్య పోరాటాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హేమలత, జ్యోతి, రేణుక తదితరులు ఉన్నారు.

శివ్వంపేట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొల్చారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

స్కీములు ప్రైవేటీకరణ ఆపి బలోపేతం చేయాలి

-సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ

కొల్చారం, జనవరి 6 ప్రభాతవార్త:

స్కీముల ప్రైవేటీకరణ ఆపి బడ్జెట్‌ను పెంచి బలోపేతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.నర్సమ్మ అన్నారు. శుక్రవారం కొల్చారంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ చంద్రశేఖర్‌రావుకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచినా స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. చాలీచాలని వేతనాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీములలో పనిచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తనపరిధిలోఉన్న సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. అంగన్వాడీ, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజనం, ఫీల్డ్అసిస్టెంట్లు, ఎన్‌హెచ్ఎం, ఐకేపీ, వీవోఏలు, సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీములు దేశ వ్యాప్తంగా పని చేస్తున్నాయని, ఇందులో దేశంలో కోటి మంది, రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లుగా పని చేస్తున్నారని, వీరిపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వీరి సమస్యల పరిష్కారానికై పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్కీం వర్కర్లుగా గుర్తించాలని, కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీంల ప్రైవేటీకరణ ఆపాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీరజ, రమాదేవి, మంజుల, రిబ్కా, పార్వతి, సునీత, సుమిత్ర, కవిత, లక్ష్మీ, మమత, మేఘాలయ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

నర్సాపూర్, జనవరి 6, ప్రభాతవార్త:

స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యలపై నిరసనలు చేయాలన్న పిలుపు మేరకు నర్సాపూర్ లోని ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కడారి నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకివచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించ డంలో కేంద్ర ప్రభుత్వం విపలం అయ్యిందన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీంల ప్రైవేటీ కరణ ఆపాలని తీర్మానాలు చేసినా ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం స్కీంవర్కర్లపై నిర్లక్ష్యం వహిస్తుందన్నారు ఇప్పటికైనా స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో స్కీం వర్కర్లకు ఒకే రకమైన సర్వీస్ రూల్స్ ఉండాలని , 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో సిఐటియు అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలను చేపడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, నాగరాణి, మంజుల, రేణుక, పద్మ. జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేవాతార్చనతో మానసిక పరిసుద్ధి కలుగుతుంది

రంగంపేట పీఠాధిపతి మాధవానందస్వామి

కౌడిపల్లి, జనవరి 6, ప్రభాతవార్త:

పాత దేవాలయాలను పునః నిర్మాణంచేసి నిత్యం దేవాతార్చనతో మానసిక పరిసుద్ధి కలుగుతుందని రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పీఠాధిపతి కౌడిపల్లి గ్రామంలోని గ్రామ దేవాలయాల పునః నిర్మాణం పనులను పరిశీలించారు. ముందుగా శ్రీహన్మాన్ మందిరం, పోచమ్మతల్లి ఆలయాల నిర్మాణ పనులు పూర్తయినందున విగ్రహ ప్రతిష్ట నాటికి మిగిలిన పనులను పూర్తి చేయించాలని ఎమ్మెల్యేకు మాధవానంద స్వామి సలహాలు ఇచ్చారు. వెంటనే స్థానికంగా ఉన్న శిల్పికు ఎమ్మెల్యే మౌకిక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం శ్రీ రేణుక ఏల్లమ్మ, కౌడిపల్లి మినీట్యాంక్ బండ్‌పై నిర్మాణంలో ఉన్న కట్టమైసమ్మ, గంగమ్మతల్లి ఆలయ నిర్మాణం కోసం స్థల ఎంపిక చేశారు. అలాగే గ్రామంలో పాడుబడిన శ్రీ శివాలయాన్ని పరిశీలించి పునః నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే సర్పంచ్‌కు సూచించారు. అనంతరం కౌడిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే పెద్దమ్మ తల్లి ఆలయ స్థలంను ఎమ్మెల్యే పరిశీలించి, తగు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా రంగంపేట పీఠాధిపతి మ్రాధవానంద సరస్వతిస్వామి మాట్లాడుతూ నూతన దేవాలయాలను నిర్మించడం సులభమేకాని పురాతన ఆలయాలను పునఃనిర్మించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆలయాల పునః నిర్మాణం చేయడంతోపాటు ధూప ధీప నైవేద్యం చేస్తుండాలని స్వామి వారు అన్నారు. ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి సొంత గ్రామమైన కౌడిపల్లిలోగల పురాతన ఆలయాలను కూల్చి తిరిగి నిర్మించడం ఆయన చేసుకున్న పుణ్యం అని మాధవానంద స్వామి తెలిపారు.

ఈ కార్యాక్రమంలో సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపిపి రాజు నాయక్, ఎంపిటీసి కాలేరు మంజుల శివాంజ నేయులు, నర్సాపూర్ సొసైటీ చైర్మన్ రాజుకుమార్ యాదవ్, నర్సాపూర్ మున్సిపాల్ కౌన్సిలర్ ఆశోక్ గౌడు యాదవ్, పార్టీ అధ్యక్షులు సాన రామాగౌడు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, గ్రామ పురోహితులు కోలాచల రాజేశ్వర్ శర్మ, కోలాచల సృజన్‌శర్మ, నాయకులు శివాంజ నేయలు, అంబర్‌సింగ్ రాథోడు, పిఆర్‌డిఈఈ ఆమరేశ్వర్, ఎఈ ప్రభాకర్, పాల్గొన్నారు.

ఆలయాల పునఃనిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మాధవానందస్వామి

970 యూనిట్లకు కమిటీ ఆమోదం

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

టిఎస్ ఐపాస్ (తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు ప్రాజెక్టుల మంజూరు ప్రక్రియ క్రింద దరఖాస్తు చేసుకున్న 1123 యూనిట్లకు స్క్రూటిని చేసి 970 యూనిట్లకు కమిటీ ఆమోదించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలియజేశారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లా ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేం దుకు దరఖాస్తూ చేసుకున్న వారిలో 03 ఎస్సీ,10 మంది ఎస్టీ లబ్ధిదా రులకు వాహనాల కొనుగోలుపై 35శాతం సబ్సిడితో రూ.40 లక్షల 60వేల 549లు మంజూరు చేసినట్లు ఆయన తెలియజేశారు. ముగ్గురు ఎస్సీ లబ్ధిదారులకు రూ.8లక్షల 30వేల 652లు ఆమోదించ గా,10మంది ఎస్టీ లబ్ధిదారులకు రూ.32లక్షల 29వేల 897లు సబ్సిడిని మొత్తం 13మందికి 40లక్షల 60వేల 549 రూపాయల సబ్సిడిని కమిటీ ఆమోదించినదని అన్నారు. మరో 95 దరఖాస్తులను వివిధ కారణాలవల్ల తిరస్కరించినట్లు ,మిగతా దరఖాస్తులు వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయన్నారు. ఈ యూనిట్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపా ధి అవకాశాలు లభిస్తాయని అదనపు కలెక్టర్ రాహుల్ శరనమ తెలియ జేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్, వెహికిల్ ఇన్స్పెక్టర్ జోసెఫ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్, ఎల్‌డి ఎం.రాంబాబు, భూ గర్భ జలశాఖ అధికారి దీప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

కొడంగల్, జనవరి 6, ప్రభాతవార్త :

టీపీసీసీ అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను కాంగ్రెస్‌పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి లబ్ధిదారులకు అందించారు. మద్దూర్‌కు చెందిన కనకప్పకు 33వేలు, కోస్గి మండలం లోదిపూర్‌కు చెందిన గోవిందమ్మకు 10వేల 5వందలు, పోలేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మప్పకు 22వేల 5వందలు, బొంరాస్‌పేట్ మండలం కొత్తూర్‌కు చెందిన భీమప్పకు 22వేల 5వందలు, చిల్‌మూల్‌మైలారంకు చెందిన నర్సిములుకు12వేలు, దౌల్తాబాద్ మండలం సూరాయిపల్లి గ్రామానికి చెందిన 27వేల రూపాయాలు అందించడం జరిగిందన్నారు. మొత్తం లక్ష 27వేల 5వందల రూపాయాలు అందించడం జరిగిందన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

పూడూరు, జనవరి 6, ప్రభాతవార్త :

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల విద్యా వనరుల కేంద్రంలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఎంపిపి పూడుగుర్తి మల్లేశంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి ప్రభుత్వం అండగాఉంటుందని వివరించారు. అదేవిధంగా మండలం పరిధిలోని మన్నెగూడకు చెందిన ఆదిల్ గ్రూపుకు చెందిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మండలం పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో వెలసిన మైసమ్మ దేవాలయాన్ని దర్శిం చుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో జడ్పిటిసి మేఘమాలగుప్తా, పరిగి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ అజారుద్దీన్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహి పాల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పి నర్సింహ్మారెడ్డి, పూడూరు ఉప సర్పంచ్ టి రాజేందర్, నాయకులు ఆదిల్, సాయిలు, హకీం, జాహెద్, అశోక్, అంజ య్య, పలువురు తదితరులు పాల్గొన్నారు.

బకాయిదారులు రుణ సమాధాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బొంరాస్‌పేట, జనవరి 6 ప్రభాతవర : ఎస్‌బిఐ బ్యాంకులో రుణాలు పొంది తిరిగి చెల్లించక మొండి బకాయిదా రులుగా ఉన్న రైతులు రుణ సమాధాన్‌ని సద్వినియోగం చేసుకోవాలని బొంరాస్‌పేట్ ఎస్‌బిఐ మేనేజర్ లవకుమార్ అన్నారు. అయన మాట్లాడుతూ రుణ సమాధాన్ 2022-23లో భాగంగా రుణాలు పొంది మొండి బకాయిదారుల రైతు రుణాలపై 15 నుండి 70 శాతం వరకు బ్యాంకు రాయితీ అందిస్తుందని తెలిపారు. రైతులు తీసుకున్న రుణం అసలు, వడ్డీపై రాయితీ అందిస్తుందన్నారు. మండల మొత్తం 2వేల 500వందల మంది రైతులు మొండి బకాయిదారులు ఉన్నారన్నారు. ఈ అవకాశం మార్చి నెలవరకు అందుబాటులో ఉంటుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాంకు నుండి రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని వడ్డీ భారం తగ్గిం చుకోవాలని అయన తెలిపారు. రెన్యూవల్ కోసం రైతులు తమ పట్టాపాసు పుస్తకం, ఆధార్‌కార్డు, ఆర్‌ఓఆర్, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్‌లను తీసుకు వచ్చి ఎస్‌బిఐ బ్యాంకును సంప్రదించాలని అయన సూచించారు.

'కంటి వెలుగు'ను విజయంతం చేయాలి

ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

సంగారెడ్డి బ్యూరో, జనవరి 6. ప్రభాతవార్త:

శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్లు కనబడకుండా ఎవరు ఉండకూడదని ప్రజల కంటి సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని అన్నారు. ఈ నెల 18 నుంచి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద మాస్ ఐ స్క్రీనింగ్ మన రాష్ట్రంలో జరుగుతుందన్నారు. కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు ఏర్పాట్లు చేయడానికి ప్రతి రోజు క్యాంపు వెయ్యి రూపాయల చొప్పున పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల కళ్లద్దాలు అవసరమని తెప్పించామన్నారు. కంటి వెలుగు శిబిరాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తాయని, శని, ఆదివారాలు, పండుగ రోజులలో క్యాంపులు ఉండవని తెలిపారు. ఈ నెల 18 నుండి జూన్ నెలాఖారులోగా అందరికీ పరీక్ష చేయాలన్నారు. కంటి వెలుగు క్యాంప్‌లపై విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు ప్రజాప్రతినిధులు అన్ని క్యాంపులలో పాల్గొనాలని సూచించారు. ప్రతి క్యాంపులో పేషెంట్స్ డాక్టర్స్ సమయానికి వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదన్నారు.

జిల్లాలోని అన్ని టీములను సరిగ్గా మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచిం చారు. ఎంపీపీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ, సర్పంచ్ లకు సమావేశం నిర్వహించాలన్నారు. ప్రజలకు కళ్ల దానంపై అవగాహన కల్పించాలని మంత్రి కోరారు. ఈ అవగాహన సదస్సులో జెడ్పిచైర్ పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, ఎంపీలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, బిబి పాటీల్, శాసనమండలి సభ్యులు, జిల్లాలోని శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, టీఎస్ ఎంఐసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీసీఎంస్ చైర్మన్ శివకుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ఉద్యోగ భద్రత కల్పించాలి

చిన్నశంకరంపేట, జనవరి 6, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు కనీస వేతనాలను అందించాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేషం డిమాండ్ చేశారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో తహసీల్దార్ కార్యాలయంఎదుట నిరసన వ్యక్తం చేసిన అనంతరం తహసీల్దార్ రాజేశ్వర్ రావుకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేల అందించాలని, ఉద్యోగ భద్రతను కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరేస్తాం

-నర్సాపూర్ పాలక్ కూన శ్రీశైలంగౌడ్

మాట్లాడుతున్న కూన శ్రీశైలంగౌడ్

వెల్దుర్తి, జవవరి 6 ప్రభాతవార్త: రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేస్తామని నర్సాపూర్ పాలక్ కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడ

అదనపు కలెక్టర్‌కు పూల మొక్కను అందజేస్తున్న ఆపరేటర్లు

ఉద్యోగ భద్రత కల్పించాలి

జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసిన ఈ-పంచాయతీ ఆపరేటర్లు

జగదేవ్‌పూర్, జనవరి 6 (ప్రభాతవార్త): సిద్దిపేట జిల్లాలోని ఆయా మండలాలలో ఈ-పంచాయతీ వ్యవస్థలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లా ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్ర వారం జిల్లా అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ ముజా మిల్‌ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఈ-పంచాయతీ అధ్యక్షుడు పులుగారి నవీన్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు మంద లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు చల్లా రం వెంకటరాజిరెడ్డి మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా ఈ-పంచా యతీ వ్యవస్థలో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు విజయవంత మయ్యేలా చూస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి, ఈ-గ్రామ్ స్వరాజ్, ఆసరా పెన్షన్లు, డెత్ సర్టిఫికెట్ల నమోదు, బర్త్ సర్టిఫికెట్ల మంజూరు, భవన నిర్మాణ పర్మిషన్లు, ట్రేడ్ లైసెన్స్‌ల మంజూరులాంటి పనులను ఆన్‌లైన్ చేస్తున్నామని,మా సేవలను గుర్తించి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా చాలీచాలని వేతనా లతో ఇబ్బంది పడుతున్నామని,వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఈ-పంచాయతీ సంఘం ప్రధాన కార్యదర్శి బరిగె నర్సింలు, కోశాధికారి తడ్కమడ్ల సంతోష్, ఈ-పంచాయతీ సంఘం సభ్యులు పరశురాం, రాజేందర్‌రెడ్డి, నాగరాజు, సుభాష్, కిషన్, రాజు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్ నేతలు

ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి శ్రవణ్

అసుపత్రి నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

బెజ్జంకి, జనవరి 6, ప్రభాతవార్త : ప్రజలను మభ్య పెడుతూ బిఆర్ఎస్ నాయకులు కాలం గడుపుతున్నారని ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి శ్రవణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామం లో వంద పడకల అసుపత్రి నిర్మాణానికి పరిశీలన చేసిన స్థలాన్ని ఆయన నాయకులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వంద పడకల అసుపత్రి నిర్మిస్తామని స్థల పరిశీలన చేసి ఏళ్లు గడుస్తున్నా కనీసం మట్టి తీయకుండా కేవలం వారు చేసిన వాగ్దానాలను మాటలకు పరిమితం చేసి ఆచరించడంలో విఫలమవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా పేదలకు అందుబాటులో వైద్యం అందేలా వంద పడకల అసు పత్రిని నిర్మించాలని లేదంటే రానున్న రోజుల్లో ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో అందోళనలుచేస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు ప్రతాప్‌రెడ్డి, దొంతర వేణి మహేష్, సీపీఐ గ్రామ కార్యదర్శి నిమ్మ ధర్మారెడ్డి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలి

ఇంటి ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

నంగునూర్, జనవరి 6, ప్రభాతవార్త : మండలపరిధిలోని పాలమాకుల గ్రామానికి చెందిన ఏటి హరికృష్ణను కవ్వం అనిల్ బైక్‌పై వచ్చి బుధవారం రాత్రి ఢీకొట్టడంతో హరికృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయమై గురువారం గ్రామ పెద్దల సమక్షంలో మృతిచెందిన హరికృష్ణ కుటుంబాన్ని ఆదుకుంటామని మృతికి కారణమైన అనిల్ కుటుంబ సభ్యులు మృతుని కుటుంబానికి హామీ ఇచ్చారు.శుక్రవారం మృతుని కుటుంబానికి ఎలాంటి పరిహారం ఇవ్వకుండా ఇంటికి తాళంవేసి పరారు కావడంతో మృతుని కుటుంబ సభ్యులు, బంధు వులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి అనిల్‌రెడ్డి ఇంటి ముందు మృతదేహాన్ని పెట్టి బైటాయించారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఇంటి ముందే బైటాయిస్తామన్నారు. హరికృష్ణ మృతితో భార్య, పిల్లలు అనాథలై రోడ్డున పడ్డారన్నారు.

విద్యార్థులు డిజిటల్ క్లాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ అనితబాలయ్య

చిన్నకోడూరు, జనవరి 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని చౌడారం ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం డిజిటల్ క్లాస్ నిర్వహణకు టివిని సర్పంచ్ అనితబాలయ్య ప్రారంభించారు. అలాగే విద్యార్థులకు క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా ర్థులు డిజిటల్ క్లాస్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పానుగంటి నర్సింహాచారి, ఉపాధ్యాయులు రమేష్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయ నిధి : సర్పంచ్ శ్రీనివాస్

మిరుదొడ్డి, జనవరి 6, ప్రభాతవార్త : పేదలకు వరం సిఎం సహాయ నిధి అని సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని మోతే గ్రామానికి చెందిన సిద్దమైన సుగుణకు సిఎం సహాయనిధి కింద మంజూరు వచ్చిన రూ.16000,00 చెక్కును సర్పంచ్ చేతుల మీదుగా లబ్దిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో ఎస్.రంజిత్, పి.నర్సింహ్మారెడ్డి, కమ్మర్ రవి, జి.రమేష్, ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్కీంల ప్రైవేటీకరణ ఆపి బలోపేతం చేయాలి

మిరుదొడ్డి, జనవరి 6, ప్రభాతవార్త : స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని దేశవ్యాప్త నిరసనలో భాగంగా శుక్రవారం మిరుదొడ్డి, అక్బర్ పేట-భూంపల్లి మండలాల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వ హించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ నాయకులు కాముని గోపాలస్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. స్కీం వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. స్కీం వర్కర్లుగా పని చేస్తున్న వారిలో చాల వరకు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించకుంటే అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మద్దెల అంజయ్య, ఎల్లం, అంగన్‌వాడీలు భూలక్ష్మీ, సురేఖ, భాస్వరాణి, అశ కార్యకర్తలు బాలమణి, కవిత, మాలతి, సుజాత, అరుణ, రమ్య, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

దుబ్బాక తహసీల్దార్‌కి వినతి పత్రం అందిస్తున్న ఆశవర్కర్లు

అక్బర్‌పేట భూంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్న చేస్తున్న దృశ్యం

స్కీమ్‌వర్క సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

దుబ్బాక, జనవరి 6, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీ ల్దార్ కార్యాలయం ముందు ఆశవర్కర్లు ధర్నా నిర్వ హించారు. అనంతరం తహసీల్దార్ సలీంకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ దేశంలో సుమారుగా 72 రకాల స్కీంలలో ఆశ, అంగన్ వాడీ, మధ్యాహ్నభోజనం, ఐకేపి, సాక్షర భారతి, వంటి స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో కోతలు విధించి మోసం చేస్తుందన్నారు. ఈ స్కీంల వల్ల పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యా, వైద్యం, పౌష్టికా హారం అందుతున్నాయని, అలాగే ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం లో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 26 వేల ఇవ్వా లని, ఉద్యోగ భద్రత కల్పించాలని,పెన్షన్ 10 వేల తో పాటు ఈఎస్ఐ, గ్రాడ్యుటీ మొదలైన సామాజిక భద్రత చర్యలను అమలు చేయాలని, లేనట్లయితే దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబు తారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షు రాలు జి. పద్మ, అంగన్‌వాడి, ఆశ వర్కర్ వివిధ రంగాల కార్మికులు విజయ, మంజుల, బాల్‌లక్ష్మి, స్వరూపా,పుష్ప, లత, శ్యామల, భాగ్యలక్ష్మి, చంద్రకళ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

వర్గల్‌లో...

వర్గల్, జనవరి 6 (ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌ల ప్రైవేటీకరణ ఆపి స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో స్కీమ్ వర్కర్లతో కలిసి వర్గల్ తహసీల్దార్ సతీష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నడుపుతున్న ఐసిడిఎస్, ఎన్‌హెచ్ఆర్ఎం తదితర స్కీమ్‌ల ప్రైవేటీకరణ ఆపాలని, అందులో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశావర్కర్లను కార్మి కులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, ఆరోగ్యబీమా, పిఎఫ్, సెలవుల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

వర్గల్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎల్లయ్య

అక్బర్‌పేట భూంపల్లిలో...

అక్బర్‌పేట భూంపల్లి, జనవరి 6, ప్రభాతవార్త: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం స్కీం వర్కర్లను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు.శుక్రవారం అక్బర్ పేట భూంపల్లిలోని స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్ వాడి టీచర్లు ధర్నా నిర్వహించి తహశీల్దార్ వీరేశంకి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 72 రకాల స్కీంలలో ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఐకేపి, సాక్షరభారతివంటి స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా కేంద్రం లో బిజెపి ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కోతలు విధిస్తూ స్కీం వర్కర్ల ను మోసం చేస్తుందని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ స్కీంల వల్ల పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యా, వైద్యం, పౌష్టికాహారం అందుతున్నాయని, అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెన్షన్ కనీసం 10 వేలు, ఈఎస్ఐ, గ్రాడ్యుటి మొదలైన సామాజిక భద్రత చర్యలను అమలు చేయాలని లేని యేడల భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా కార్మిక వర్గం కేంద్ర బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాడానికి సిద్ధపడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్లం, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో

14 రోజుల్లో యాభై డయాలసిస్ నిర్వహణ : సూపరింటెండెంట్

హుస్నాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరంభించిన పద్నాలుగు రోజుల్లోనే యాభై మంది రోగులకు డయాలసిస్ నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్‌రెడ్డి తెలిపారు.హుస్నాబాద్ సామాజిక ఆరోగ్యకేంద్రంలో నెలకొల్పిన అపెక్స్ కేర్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్ యంలో ఉత్తమ సేవలను అందిస్తూ ఈ ఘనతను సాధించినట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా వారిని రమేష్‌రెడ్డి అభినందించారు. అభినందించిన వారిలో డయాలసిస్ యూనిట్ ఇంచార్జి అనిల్, భానూప్రకాశ్, సాయిచరణ్, సుకన్య, హరీష్, సాయికుమార్, ఆరగ్యోమిత్ర రమేష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎఫ్‌డిసి చైర్మన్

సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 6 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని 2వ వార్డులో సిసిరోడ్డు పనులను రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సారథ్యంలో గజ్వేల్ గణనీయమైన అభివృద్ధి చెందుతుందని, గజ్వేల్-ప్రజ్ఞా పూర్ మున్సిపల్‌లో దశలవారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలి పారు. ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు కొనసాగుతున్నాయని సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, 2వ వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, బబ్బూరి రజిత, ఉప్పల మెట్టయ్య, రహీం, బిఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు నవాజ్‌మీరా, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు సయ్యద్ మతీన్, కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ ఆర్‌కె.శ్రీనివాస్, నాయకులు సమీర్ పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంతత

-నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, జనవరి6 ప్రభాతవార్త:

అయ్యప్ప దీక్షతో మానసిక ప్రశాంతతతో పాటు దైవ చింతన లభిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట నుండి శబరిమలకు తరలివెళ్తున్న అయ్యప్ప భక్తులతో మాట్లాడారు. శబరిమలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ నూతన బస్సు సౌకర్యాన్ని కల్పించిం దని, భక్తులు క్షేమంగా వెళ్లి రావాలని ఆయన సూచించారు. అనంతరం గురుస్వామి రామచంద్రాచారి ఆధ్వర్యంలో అయ్యప్ప పడి పూజ నిర్వహించి శబరిమలకు వెళ్లే అయ్యప్పలకు ఇరుముడులు ధరింపజేశారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు, గురుస్వాములు వెంకట్రావ్, రామన్న, పరంధాం, రామ్మూర్తి, శ్రీహరి, సాయిరాం, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

తిరుప్పావై ప్రవచనములో పాల్గొన్న గజ్వేల్ వెంకటేశ్వర దీక్షాస్వాములు

కనుల పండువగా తిరుప్పావై ప్రవచనములు

గజ్వేల్, జనవరి 6 (ప్రభాతవార్త): తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యం లో ధనుర్మాసోత్సవాలలో భాగంగా నిర్వహించిన తిరుప్పావై ప్రవచనములు కన్నుల పండువగా జరిగినట్లు గజ్వేల్‌లోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హయత్‌నగర్‌లోని కుంట్లూరులో గల యాజ్ఞికపీఠం భరద్వాజాశ్రమ ఆలయంలో టిటిడివారిచే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పూర్ణిమను పురస్కరించుకొని శ్రీ సుదర్శనయాగం, పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా జరిగినట్లు తెలిపారు. అనంతరం తిరుప్పావై 22వ పాశురము కాలక్షేపము వైభవంగా జరుగగా శ్రీమాన్ అమరవాది వెంకటనరసింహచార్యులు ఆ పాశురంలో శ్రీకృష్ణుని మేలుకొలిపిన గోపికల విషయాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ నుంచి వెంకటేశ్వర దీక్షాపరులు పెద్దసంఖ్యలో పాల్గొని తిలకించినట్లు తెలిపారు.

బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఏఎంసి చైర్మన్

గజ్వేల్, జనవరి 6 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కాసమొల్ల శేఖర్ గురువారం అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట వైస్ ఎంపిపి కృష్ణాగౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, సీనియర్ నాయకులు మాధవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, అశోక్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం

చిన్నశంకరంపేట, జనవరి 6, ప్రభాతవార్త: మండల పరిధి శాలీపేట గ్రామానికి చెందిన శ్రీజ పదవ తరగతి వరు చదివి ఆర్థిక స్థోమత లేక చదువు మానేసింది. కొన్ని నెలల క్రితం తండ్రి రమేష్ అనారోగ్య సమస్యతో బాదపడుతూ మరణించాడు. భర్త మరణాన్ని జీర్ణించుకోలేని భార్య మంజూల ఆరోగ్యం క్షీణించి మంచానికే పరిమితమైంది. అన్ని ఒడిదోడుకులను తట్టుకుంటూ కుటుంబ బాధ్యతను భూజాన వేసుకున్న శ్రీజ ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరి చదువు మానేసి ఇంట్లోనే ఉంటూ డిడీలు చుడుతూ కుటుంబాన్ని పోషిస్తుంది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గత నెల వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రతి నెల రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ఆ కుటుంబానికి బరోసా కల్పించారు. బాగా చదువుకోని ఉన్నత స్థాయిలో ఉండాలని, చదువుకు అయ్యే ఖర్చు బరిస్తానని తెలిపారు. శుక్రవారం శ్రీజకు ఆర్థిక సహాయాన్ని పంపగా వైస్ ఎంపీపీ సత్యనారాయణ ఆమెకు అందించారు. ఈ ఆర్థిక సహాయం ఎల్లప్పుడు అందుతూనే ఉంటుందని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న తిరుపతిరెడ్డిని గ్రామస్తులు అభినందించారు. ఆయన వెంట రమేష్, కాలిదాస్, మల్లయ్య తదితరులున్నారు.

జిల్లాలో పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి

సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సతీష్

సిద్దిపేట రూరల్, జనవరి 6, ప్రభాతవార్త : నూతన పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఈనెల 8న వడ్డెపల్లి దయానంద్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 8న నిర్వహించడం జరుగు తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సం క్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో సిఎం కెసిఆర్ చేనేత బీమాపథకం ప్రవేశపెట్టారని తెలిపారు. పద్మశాలీలు రాజకీయంగా, అర్థికంగా, విద్య పరంగా మరింత ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. జిల్లాలో పద్మశాలీల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో పద్మశాలి సంఘాన్ని మరింత పటిష్టం చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమా నికి జిల్లాలోని పద్మశాలి బంధువులు పెద్దయెత్తున్న పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, చేనేత హాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభా కర్, చైర్మన్ పవర్‌లూమ్, టెక్స్‌టైల్స్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు తదితరులు హాజరవుతారని తెలిపారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు, విశ్రాంత ప్రధానోపాధ్యా యులు బూర మల్లేశం తదితరులు మాట్లాడారు. సమావేశంలో పద్మశాలి సంఘం నాయకులు బూర మల్లేశం, డాక్టర్ స్వామి, ముదిగొండ శ్రీనివాస్, కాముని రాజేశం, వంగరి శ్రీశైలం, చేర్యాల వెంకన్న, వడ్డెపల్లి హనుమంతు, దేవేందర్, బిక్షపతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డా॥సతీష్

బూత్ కమిటీల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, జనవరి 6, ప్రభాతవార్త : రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా ఈనెల 7న నిర్వ హించే వర్చ్యువల్ బూత్ కమిటీల సమ్మేళనంలో బిజెపి శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని కొండ భూదేవి గార్డెన్స్‌లో ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. పార్టీశ్రేణులు 9.30 లోపు గార్డెన్‌కు చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఐడి కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. బూత్ కమిటీలు మొత్తం పాల్గొనలన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎంపిపి పరామర్శ

మర్కుక్, జనవరి 6 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మ్యాకచెవుల సత్తమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందిం చారు. వీరితోపాటు వార్డు సభ్యులు గణేష్, మధుసూదన్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ బోయిని మల్లేశం, జుట్టు సుధాకర్, శశిధర్, రఘునందన్, బాలస్వామి తదితరులు ఉన్నారు.

ఎంపిటిసి కుటుంబానికి మాదాసు శ్రీనివాస్ పరామర్శ

రాయపోల్, జనవరి 6, ప్రభాతవార్త : ఎంపీటీసీ రాంపల్లి యాదమ్మ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధకరమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. రాయపోల్ ఎంపీటీసీ యాదమ్మ ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం ఆమె కుమారుడు సతీష్‌ను పరామర్శించారు. ఆయన వెంట గజ్వేల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెండ మధు, నాయకులు రమేష్ గౌడ్, ఆత్మకమిటీ డైరెక్టర్ మురళి గౌడ్, విష్ణు, రాజు, స్వామి, నవీన్ తదితరులు ఉన్నారు.

జీవన ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

జగదేవ్‌పూర్, జనవరి 6 (ప్రభాతవార్త): మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు ఆధ్వర్యంలో వరి పంటలో భాస్వరాన్ని కరిగించే ఎరువుల వాడకంపై రైతులకు క్షేత్ర ప్రద ర్శన ద్వారా అవగాహన కల్పించారు. శుక్రవారం కొత్తపేట గ్రామంలో రైతుల పంటపొలం వద్ద జీవన ఎరువుల వాడకంపై అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవన ఎరువులు, మొక్కల వేర్ల పెంపకం, ఎదుగుదలకు భాస్వరం చాలా ఉపయోగపడతాయని, భాస్వరం భూమిలో వేసినప్పుడు త్వరగా లభ్యంకాని రూపంలోకి మారుతుందని, ఈ లభ్యంకాని భాస్వరాన్ని జీవన ఎరువులు సూక్ష్మజీవులతో కరిగించి తిరిగి మొక్కలకు ఎరువులను అందిస్తాయన్నారు. ఈ జీవన ఎరువులను వాడి భాస్వరం ఎరువుల వాడకం తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో ఇటిక్యాల క్లస్టర్ ఏఈఓ మహ్మాద్ ఖలీల్, రైతులు నర్సింహ తపాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌లపై చర్యలు తీసుకోవాలి

వైఎస్సార్‌టిపి నియోజకవర్గ ఇన్‌చార్జి అయిలేని మల్లిఖార్జునరెడ్డి

అక్రమ లేఅవుట్‌లపై చర్యలు తీసుకవాలంటూ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న మల్లకార్జున్‌రెడ్డి

హుస్నాబాద్, జనవరి 6, ప్రభాతవార్త : పట్టణ శివారుల్లో ప్రజాప్రతి నిధులు ఇష్టారాజ్యంగా వ్యవసాయభూముల్లో ఎలాంటి లేఅవుట్ లేకుండా ప్లాట్లుగా చేసి దోచుకుతింటున్నారని ఈ అక్రమ దందా విషయంపై

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

హత్నూర అభివృద్ధికి అహర్నిషలు కృషి : ఎమ్మెల్యే

హత్నూర జనవరి 6,ప్రభాతవార్త: హత్నూర గ్రామాభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని అన్నారు. మండల కేంద్రలో మరికొన్ని పనులు పూర్తి చేయాల్సి ఉందని అవికూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ హత్నూరలోని మైనార్టీల స్మశానవాటికకు అవసరమైన ఏస్టిమెంట్‌ను తయారు చేయించి, దానికి తగినన్ని నిధులు మంజూరు చేస్తామని మదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. హత్నూరలో రోడ్డు వెడల్పు పనులు పూర్తిచేసి, డివైడర్ నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను మైనార్టీ నాయకులు శాలువాతో సన్మానించి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హత్నూర మస్జీద్ కమీటి ఆధ్యక్షులు నవాబ్,ప్రధానకార్యాదర్శి మహ్మద్‌శారుల్లా, ముఫ్తీ అబ్దుల్‌బారీ, సర్పంచ్ వీరస్వామీగౌడ్,వార్డు సభ్యులు ఖధీర్, ఆసీఫ్, ఎంపిపి నర్సింలు,స్థానిక నాయకులు ఇస్మాయిల్, వాజిద్, మెహెరాజ్,అఫ్జల్, ఖాజబై, దౌల్తాబాద్ వార్డు సభ్యులు గౌస్,అజీజ్‌లు, యాదుల్, జాంగీర్,గౌసోద్దిన్(పాషా) పాల్గొన్నారు.

నిధులు మంజూరైనా.. పాఠశాల పనులు ప్రారంభించడంలేదు

జడ్పీటిసి అంజనేయులు

జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి అంజనేయులు

హత్నూర జనవరి 6,ప్రభాతవార్త: హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ ఉన్నతపాటశాల సమస్య శుక్రవారం జరిగిన సంగారెడ్డి జిల్లా సర్వసభ్యసమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజయ్‌పాల్‌రెడ్డి ఆధ్యక్షతన శుక్రవారం సంగారెడ్డి జిల్లాపరిషత్ సర్వసభ్యసమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న హత్నూర జడ్పీటిసి అంజనేయులు సమస్యను ప్రస్తావిస్తూ, దౌల్తాబాద్ ప్రభుత్వఉన్నతపాఠశాల కు ప్రహరికి నిధులు మంజూరయ్యాయని,కాని అధికారులు పనులు చేపట్టడంలేదని అన్నారు. కొర్టుకేసు పేరుతో, ఆలస్యంచేస్తూన్నరని అన్నారు. కొర్టులో కూడ పాఠశాలకు అనుకూలంగానే తీర్పు వచ్చిందని అన్నారు. అధికారులు వెంటనే పనులు ప్రారంబించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో జడ్పీటిసి అంజనేయులు కోరారు. దీనితో పాటు దౌల్తాబాద్‌లో తైబజార్ వేలం వేయకుండా, ప్రైవేటు వ్యక్తులు వసూలు చేస్తూన్నారని, వారు వారి ఇష్టానుసారంగా తైబజార్ రుసుము వసూలు చేస్తూన్నారని ఆరోపించారు, అందులో ప్రభుత్వానికి ఆదాయం ఎంత వస్తుందో తెలయని పరిస్థితి నెలకోందని అన్నారు. తైబజార్ వేలం నిర్వహించాలని, గతంలో వసూలు చేసిన తైబజార్ వసూళ్ళపై విచారణ జరిపించాలని ఆయన కోరారు. తైబజార్ వేలం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు జడ్పీటిసికి హామీ ఇచ్చారు.

క్రికెట్ టౌర్నమెంట్ ప్రారంభం

కంగ్టి, జనవరి6 ప్రభాతవార్త: కంగ్టి గ్రామంలో బంజారా ప్రీమియర్ లీగ్ టౌర్న మెంట్‌ను నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తనయుడు రోషన్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు రోషన్‌రెడ్డి మాట్లాడుతూ టౌర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని, క్రీడలు, వ్యాయామం ఆరోగ్యానికి చాలా మంచివని, తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి సంవత్సరం ఈ టౌర్న మెంట్‌ను సుక్కల్ తీర్త్ పంచాయితీ ఎంపీటీసీ లక్ష్మీబాయి గంగారాం తనయుడు జాదవ్ నెహ్రూ నాయక్ ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమని, ఇందులో మొ త్తం 40 జట్లు పాల్గొనడం జరుగుతుందని, మొదటి జట్టుకు బహు మతిగా రూ.55,555, రెండవ జట్టుకు బహుమతిగా రూ.22,222 అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు సిద్ధు పాటిల్, ఎంపీటీసీ కిరణ్, రాజు సేట్, క్రీడకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు అవగాహన కార్యక్రమంలో జడ్పీటిసి

న్యాల్‌కల్, జనవరి 6, ప్రభాతవార్త: త్వరలో ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్ కార్యాలయంలో కార్యక్రమం కరపత్రాన్ని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించారన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు పాల్గొని కంటి వెలుగుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటిసి బోడ స్వప్న సూచించారు.

టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వడానికి సిఎం కెసిఆర్ సానుకూలత

ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

రామచంద్రాపురం, జనవరి 6, ప్రభాతవార్త: బదిలీలు, ప్రమోషన్లపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో ఆదివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, జెడ్పీహెచ్‌ఎస్ బీహెచ్‌ఈఎల్, రామచంద్రాపురం, బీరంగూడ, కిష్టారెడ్డిపేట, ఇంద్రేశం, సుల్తాన్‌పూర్, బొల్లారం ఉన్నత పాఠశాలలకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వడానికి సిఎం కెసిఆర్ సానుకూలతను తెలియచేశారని చెప్పారు. విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో కోర్టుకేసుల ఉపసంహరణ గావించుటకై వివిధ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సమావేశంలో ప్రమోషన్లు షెడ్యూల్ ఖరారు కానుందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్, జిల్లా గౌరవాధ్యక్షులు ప్రభు, ప్రతికా సంపాదక కార్యవర్గ సభ్యులు ఆకుల మాణయ్య, పూర్వ జిల్లా అధ్యక్షులు సంగయ్య గౌడ్, రామచంద్రాపురం మండల అధ్యక్షులు మరళీధర్, ప్రధాన కార్యదర్శి మజీద్, జిన్నారం మండల అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శులు విఠల్‌రెడ్డి, బండి శ్రీనివాస్, అమీ న్‌పూర్ అధ్యక్షులు మాణయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముద్దం భాస్కర్‌రెడ్డి, పట్నం సురేందర్, రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇనార్బిట్‌మాల్ రాయితీలు

ఇనార్బిట్‌మాల్ హైదరాబాద్ వద్ద రాయితీల వర్షం కురుస్తోంది. దాదాపు 100కు పైగా బ్రాండ్లపై 50శాతం వరకు రాయితీని జనవరి నెలాఖరు వరకూ అందిస్తుంది. ఈ మాల్ యొక్క ఎండ్ ఆఫ్ సీజ్ సేల్ కొనసాగుతుంది. ఈ అమ్మకాల నుంచి అత్యధికంగా పొందేందుకు మరియు మీ అభిమాన వస్తువులను అసలు వదులు కోకుండా ఉండేందుకు వీలైనంత త్వరగా మాల్ విచ్చేయండి.

రెవిన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న వర్కర్లు

తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన

స్కీమ్ వర్కర్ల హక్కులను పరిరక్షించాలి

-రెవెన్యూ కార్యాలయాల ముందు వర్కర్ల నిరసనలు

ఝరాసంగం, జనవరి 6, ప్రభాతవార్త: స్కీమ్ వర్కర్ల హక్కుల పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్కీమ్ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం రెవిన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు కె చంద్రన్న ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వనిత పత్రం అందచేశారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ అంగన్‌వాడి, ఆషా, మధ్యాహ్న భోజనం, గ్రామీణ ఉపాధి హామి, ఎన్‌హెచ్‌ఎంలోని స్కీమ్‌లు, ఐకెపి విఓఏలు, సర్వశిక్షా అభియాన్ తదితర 72 స్కీమ్‌లలో అనేక మంది 4 దశాబ్దాలుగా పని చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను మారు మూల గ్రామాల్లోని ప్రజలకు అందేచేలా వర్కర్లు చేస్తున్న కృషి అమోఘమన్నారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం స్కీమ్‌లను నిర్వీర్యం చేసే యత్నాలు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. భారతేదశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆయా రకాల స్కీమ్ వర్కర్లకు ఒకే విధమైన సర్వీస్ రూల్ ఉండాలన్నారు. స్కీమ్ వర్కర్లకు నెలకు 10వేల రూపాయలు పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ తదితర అన్ని సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, కార్మిక చట్టాల పరిధిలోకి స్కీమ్ వర్కర్లను తీసుకోవాలని హితువు పలికారు.

న్యాల్‌కల్‌లో..

న్యాల్‌కల్, జనవరి 6, ప్రభాతవార్త: ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల ధరికి చేరేలా సేవలందిస్తున్న స్కీరం వర్కర్లకు ప్రభుత్వాలు సహకారం అందించేదెప్పుడంటూ సిఐటియు మండల కార్యదర్శి ఎన్ సంగయ్య విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న స్కీరం వర్కర్లు (అంగన్‌వాడి, ఆశా వర్కర్లు, ఐకెపి, ఉపాధి హామి తదితర) సిఐటియు ఆధ్వర్యంలో నిరసనకు పూనుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంగయ్య మాట్లాడుతూ ప్రజలకు సేవలందిస్తున్న స్కీరం వర్కర్లు నిత్యం అర్ధాకలితో అలమటించాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కీరం వర్కర్లకు 26వేల రూపాయల కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులకు అందిస్తున్న పథకాలను స్కీరం వర్కర్లకు అందేలా చూడాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి స్కీం వర్కర్లకు సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంగయ్య హితువు పలికారు.

ఏడుపాయల వనుదర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

-జగమాలతో సత్కరించిన బిఆర్ఎస్ నాయకులు

పాపన్నపేట, జనవరి 6, ప్రభాతవార్త: మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఏడుపాయల వనదుర్గా భవాని మాతను శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ మర్యా దలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలుకగా ఆలయ గర్భగుడిలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి జన్మదినం కావడంతో ఆలయ ఆవరణలో బిఆర్ఎస్ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏడుపాలయ ఆలయ కమాన్ వద్ద పార్టీ నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. మండలంలోని కొత్తపల్లిలోని పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి జగన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెంకట్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు గురుమూర్తి గౌడ్, యం లింగారెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్రాములు, నవీన్, శ్రవంతి శ్రీనివాస్, మల్లేశం, శ్రీకాంత్, కుబేరుడు, వసంత శ్రీనివాస్‌రెడ్డి, రాములు, సరస్వతి వెంకటేశం, బాబర్ పటేల్, బాబాగౌడ్, ఆంటోని, సాయిరెడ్డి, దుర్గయ్య, ఆలయ ధర్మకర్తలు వెంకటేశం, కిషన్, సాయిలు, మనోహర్, యాదయ్య, శ్రీనివాస్ రావు, మోహన్‌ఉరావు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఇఓ, చైర్మన్ దృశ్యం

టీచర్లకు ఇస్తున్న శిక్షణను పర్యవేక్షిస్తున్న పద్మావతి

పిల్లల సమగ్రాభివృద్ధికి నిబద్ధతతో పనిచేయాలి

డిడబ్ల్యూవో పద్మావతి

జోగిపేట, జనవరి 06, ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు నిబద్ధతతో పనిచేయాలని డిడబ్ల్యూవో పద్మావతి అన్నారు. ప్రీస్కూల్ విద్యార్థుల్లో శారీరక,మానసిక అభివృద్ధికి ప్రతినిత్యం చేయించే కార్యక్రమాలపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణను ఇచ్చారు. స్త్రీశిశుసంక్షేమ శాఖ, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారంనాడు అందోలు శివారులోని ఓ ఫంక్షన్‌హాలులో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో శారీరక, మానసిక, ఉద్వేగ, సామాజిక అభివృద్ధికోసం ఆటపాటల ద్వారా విద్యను అందించే విషయంలో ఇస్తున్న శిక్షణను టీచర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇకపోతే అంగన్‌వాడీ కేంద్రాలు ఒక మాడల్‌గా ఉండాలని ఆమె సూచించారు. ఇక్కడ ఇస్తున్న శిక్షణ ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపివో రేనుకా పట్టేటి, అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ తెలంగాణ ప్రతినిధి ఎమ్మెస్సార్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మోతిమాతను దర్శించుకున్న ప్రముఖులు

జాతర ఉత్సవంలో నరోత్తంకు సన్మానిస్తున్న ఆలయ కమిటి బాధ్యుల దృశ్యం

జహీరాబాద్ (మొగుడంపల్లి), జనవరి 6, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని ఉప్పపల్లి తండాలో కొనసాగుతున్న మోతిమాత జాతరను టిపిసిసి సభ్యులు వై నరోత్తం, సామాజిక ఉద్యమ కారులు ఢిల్లీ వసంత్‌లు సందర్శించారు. జాతర ఉత్సవాల్లో పాల్గొన్న నరోత్తం, ఢిల్లీ వసంత్‌లు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలకు హాజరైన నరోత్తం, ఢిల్లీ వసంత్‌లను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు నాగిశెట్టి, నాయకులు గోపాల్ తదితరులు ఉన్నారు.

పండించిన పంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం

మంత్రి తన్నీరు హరీష్‌రావు

ఝరాసంగం, జనవరి 6. ప్రభాతవార్త: సంస్థలో పని చేస్తున్న మహిళా సంఘాల సభ్యులు పండించిన పంటలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిడికన్నె గ్రామ శివారులో అరణ్య శాశ్వత వ్యవసాయ సంస్థలో జహీరాబాద్ ఎంపిబీబీ పాటిల్ ఎమ్మెల్యేలు మాణిక్‌రావు, క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్,సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, జిల్లా కలెక్టర్ శరత్‌తో కలిసి సందర్శించారు. అరణ్య సంస్థకు వచ్చిన వారికి సీఈఓ కొప్పుల పద్మ, డైరెక్టర్ కొప్పుల నరసన్న మహిళా రైతులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అరణ్యం ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటలు విధానాలు పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. సాగులో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఎంఐడీసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, ఆయా శాఖల జిల్లా అడిషనల్ కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జిల్లా అధికారులు సిహెచ్ ఎల్లయ్య, నర్సింహారావు,శ్రీనివాస్‌రావు, సురేష్ మోహన్, పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనంతో పౌష్టికాహారం, బాయిల్డ్ ఎగ్ తప్పనిసరిగా ఇవ్వాలి

జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్

జిల్లాపరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్ గౌడ్

పటాన్‌చెరు, జనవరి 6. ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారంతో పాటు బాయిల్డ్ ఎగ్ విద్యార్థిని, విద్యార్థులకు పెట్టాలని జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ పరిషత్ సమావేశంలో మాట్లాడుతూ. శుక్రవారం నాడు జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ జిన్నారం మండలంలోని పాఠశాలలో ప్రతి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికాహారంతో పాటు ఉడకబెట్టి గుడ్డును కూడా పంపిణీ చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఎంపీపీ కోరడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు ఇలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఇమ్యూనిటీ పవర్ పెంచుకోవడానికి మంచి పౌష్టికాహారంతో పాటు ఎగ్ పెట్టడం చాలా మంచిందని విద్యార్థులు ఎలాంటి అనారోగ్యం పాలు పడకుండా ఉంటారని తెలిపారు.

మల్లన్న జాతర మహోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, తదితరులు

పటాన్‌చెరు, జనవరి 6. ప్రభాతవార్త: పటాన్‌చెరు మండలం పోచారం గ్రామంలో ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహించినున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ ఆహ్వాన పత్రికను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ జాతరలు నిర్వహించడం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగం అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామ సర్పంచ్ జగన్, ఎంపీటీసీ కోడూరి మమతా బిక్షపతి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్ యాదవ్, పుష్ప నగేష్ యాదవ్, తలారి బిక్షపతి, ఉప సర్పంచ్ రాజు, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు జరుపుకోవాలి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, జనవరి 6, ప్రభాతవార్త: ఆనందోత్సవాల మధ్య ప్రజలందరూ గ్రామాలలో నిర్వహించే జాతర ఉత్సవాలను నిర్వహించుకోవాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంత్రి కెసిఆర్ పండుగలకు, ఉత్సవాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం నాడు రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల గ్రామంలోని సరోజనమ్మ గుట్టపై నిర్వహించిన జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు రవీందర్‌రెడ్డి, సుచరిత, కొమరయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి స్వప్న

మండలానికి అంబులెన్సులు కేటాయించండి

-జిల్లా పరిషత్ సమావేశంలో జడ్పీటిసి స్వప్న

న్యాల్‌కల్, జనవరి 6, ప్రభాతవార్త: మండలంలో 39 గ్రామాలు, రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నా అత్యవసర చికిత్సలు అందుకునేందుకు అంబులెన్సులు అందుబాటులో లేవని, అందుకు మండలానికి రెండు అంబులెన్సులు కేటాయించాలని జిల్లా పరిషత్ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ తన్నీరు హరీష్‌రావు దృష్టికి తెచ్చినట్లు జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సమావేశానికి మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణక్‌రావులు హాజరయినట్లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామాల్లో రెండు పిహెచ్‌సిలు ఉన్నా అంబులెన్సు వాహనాలు అందుబాటులో లేక క్షతగాత్రులు, గర్భిణీ మహిళలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని సభ దృష్టికి తెచ్చామన్నారు. మండలానికి రెండు 108 అంబులెన్సులు మంజూరు చేస్తే 39 గ్రామాల ప్రజలకు అత్యవసర సమయాల్లో సౌకర్యం కల్పించినట్లవుతుందని సూచించినట్లు వివరించారు. అంబులెన్స్‌ల విన్నపాన్ని సభ సానుకూలంగా స్పందించిందని జడ్పీటిసి స్వప్న భాస్కర్ వివరించారు.

వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన చింతా ప్రభాకర్

వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సదాశివపేట, జనవరి 6, ప్రభాతవార్త: ఈ నెల 8,9,10 తేదీలలో పటాన్‌చెరులో నిర్వహించబోయే టియూడ బ్ల్యూజెహెచ్ 143వ ద్వితీయ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయా లని కోరుతూ రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతాప్రభాకర్ చేతుల మీదుగా శుక్రవారం సదాశివపేట పట్టణంలోని ఆయన నివాసంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజెహెచ్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గీతమ్ అంతర్జాతీయ చిరుధాన్యాల ఉత్సవం

పటాన్‌చెరు, జనవరి 6. ప్రభాతవార్త: చిరుధాన్యాలు (మిల్లెట్స్) పై అవగాహన, వాటి ఉత్పత్తి-వినియోగాలను పెంపొందించే లక్ష్యంతో ఐక్యరాజ్య సమితి, భారత ప్రభుత్వాలు 2023ని "చిరుధాన్యాల ఏడాది" ప్రకటించాయని, ఈ నెల 25న ఆ వేడుకలను గీతమ్‌లో ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని స్కూల్ ఆఫ్ సెన్స్‌లోని ఫుడ్ సెన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె ఉమామహేశ్వరి శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. మనదేశంలో శతాబ్దాలుగా చిరుధాన్యాలను ఆహారంలో అంతర్భాగంగా వినియోగిస్తున్నామని, వాటివల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని ఆమె తెలియజేశారు. మిల్లెట్లపై అవగాహనతో పాటు వినియోగాన్ని కూడా పెంపొందించే లక్ష్యంతో తాము ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్స్ డైరెక్టర్ డాక్టర్ సవీ రత్నవతి, ఐసీఎంఆర్-ఎన్ఐఎన్‌లోని రసాయన శాస్త్ర విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ అనంతన్, ఐఐఎంఆర్‌లోని న్యూట్రిహాబ్ ముఖ్య శాస్త్రవేత్త, కార్యనిర్వహణాధికారి డాక్టర్ బి దయాకర్